**విదేశాంగ కార్యదర్శి మరియు పాకిస్తాన్ విదేశాంగ కార్యదర్శి అయిజాజ్ అహ్మద్ చౌధ్రి ల సమావేశం**

ఏప్రిల్ 26, 2016

1. ఈ రోజు "హార్ట్ ఆఫ్ ఆసియా" ఉన్నతాధికారుల సమావేశం సైడ్ లైన్స్లో భారత్ మరియు పాకిస్తాన్ల విదేశాంగ కార్యదర్శులు సమావేశమయ్యారు. వారి చర్చలు సూటిగా మరియు నిర్మాణాత్మకంగా జరిగాయి. ఇరు పక్షాలు వారికి సంబంధించిన అంశాలను లేవనెత్తారు.
2. భారత విదేశాంగ కార్యదర్శి పఠాన్ కోట్ తీవ్రవాద దాడి విచారణలో మరియు పాకిస్తాన్లో జరుగుతున్న ముంబై కేస్ విచారణలో త్వరిత మరియు కనిపించే పురోగతి అవసరాన్ని నొక్కి చెప్పారు. UN 1267 శాంక్షన్స్ కమిటీ లో JeM నేత మసూద్ అజ్హర్ ను లిస్ట్ చేసిన విషయాన్ని కూడా ఆయన లేవనెత్తారు.
3. విదేశాంగ కార్యదర్శి జయశంకర్ ద్వైపాక్షిక బంధం పై పడుతున్న తీవ్రవాదం యొక్క ప్రభావాన్ని పాకిస్తాన్ తిరస్కరించరాదని స్పష్టంగా తెలియచేసారు. పాకిస్తాన్ ను ఆధారం గా చేసుకొని భారత్ వైపు గురిపెడుతున్న తీవ్రవాద గ్రూపులు శిక్ష భయం లేకుండా పనిచేయటాన్ని అనుమతించకూడదు.
4. అపహరించి పాకిస్తాన్ కు తీసుకెళ్లబడ్డ మాజీ నావల్ ఆఫీసర్ కులభూషణ్ జాదవ్ ని కలవడానికి తక్షణ కన్సులర్ ఆక్సెస్ కొరకు మనము ఒత్తిడి పెట్టాము.
5. చర్చల్లో జాలర్లు మరియు ఖైదీలు, మరియు ధార్మిక పర్యాటనము తో సహా ప్రజల మధ్య సంబంధాలు వంటి మానవతా అంశాలు కూడా చోటు చేసుకున్నాయి.
6. ఇద్దరు విదేశాంగ కార్యదర్శులు బంధాన్ని ముందుకు తీసుకువెళ్లడంపై ఆలోచనలను పంచుకొన్నారు మరియు టచ్ లో వుండటానికి అంగీకరించారు.

న్యూ ఢిల్లీ

ఏప్రిల్ 26, 2016